# అంజి ప్రేమ కథ

✻

రచన:
శ్రీ నానుబాల రాజగోపాల్, B. Com.



(రచయిత)

మా వాడి యింటికి, ఎదురింటికి గల మధ్య దూరం 15 లేక 20 అడుగులుంటుంది. మా వాడంటే మరెవరో కాదు - నాకు ఆప్త మిత్రుడు. పిన్ని కొడుకు. వయస్సు ప్రభావమో మరేమిటో కాని మా వాడి మనసు పెడదారులు పడుతుంది.

మా వాడికి పెద్దలు పెట్టిన పేరు ఆంజనేయులు. కాని అందరూ 'అంజిగా', 'హనుమంతు' అంటే బాబు - అలా రకరకాలుగా, వెటకారంగా పిలుస్తుంటే అసహ్యమనిపించి, పేరుకి ముందు 'ప్రేమ్' అని తగిలించి, అందరికీ తన పేరు 'ప్రేమ్' అని చెప్పి - అలా పిలవమనేవాడు.

ఎదురింటిలో ఎవరు అద్దెకి వచ్చినా మూడు నెలలకంటే హెచ్చు వుండరు. ఎందుచేతనంటే ఆ ఇంటిలో వుండే ఆడపిల్లలు - నిష్కళంక సర్వ ప్రేమికుడయిన ప్రేమాంజనేయుల యొక్క వాడియైన వేడియైన ప్రేమ దృక్కులకు తట్టుకోలేక ఖాళీ చేసేస్తుంటారు.

శనివారం వెంకటేశ్వరాలయానికి, సోమవారం ఈశ్వరాలయానికి, మంగళవారం ఆంజనేయులస్వామి గుడికి - అప్పుడప్పుడు హరికథలు, ఉత్సవాలు జరిగేటప్పుడు త్రిపురసుందరి గుడికి హాజరవుతూ యుంటారు. అది భక్తో, ఆడవాళ్ళ కొంగుల రాపిడికో తెలియదు గాని - ఆ పూజిస్తున్న భగవంతుడికే ఎఱుక!

నోవెల్ వజ్రములు

నగలను అలంకరించుటకు
విశిష్టతకు ప్రసిద్ధి చెందినది,
అన్ని విధములైన కలర్ కమలములూ
మా వద్ద దొరుకును.

మా వజ్రములకు గ్యారంటీ ఇవ్వబడును.

.... .... .... .... .... .... .... ....: వివరములకు :.... .... .... .... .... .... .... .... .... .... .... ....

Phone No. 27468

**Novel Diamond Works**

7-A/2, North Sowrastra St. : : TIRUCHIRAPALLI – 620 008.

R.K.S. KNITTINGS TIRUPUR

Regd. No. 342215

మా ప్రత్యేక తయారింపులు : :

* 100% ఫైన్ * పాయల్ ఫైన్
* జిప్పీ ఫైన్ * మైసన్ ఫైన్
* రాకెట్ ఇంటర్ లాక్ * 100% పాయల్ కలర్ వెస్ట్స్
* 100% రిబ్ బ్రీఫ్స్ * ట్రంక్స్ * మమతా ఫైన్

Phone : 2 016

R. K. S. Knittings

43, Cauvery St, TIRUPUR - 638 602

మా వాడు సన్నగా, పీలగా, పొడవుగా అమితాబచ్చన్‌ని ఇమిటేట్ చేస్తూయుంటాడు. రైల్వే స్టేషన్స్ ఉమన్స్ కాలేజి, సినిమా హాల్స్ రోడ్డు, గరల్స్ పాలిటెక్నిక్, దేవాలయాలు మా వాడి ప్రేమ కేంద్రాలు.

మా వాడు ఎదురింటి అమ్మాయిల్ని, పక్కింటి అమ్మాయిల్ని, మధ్య వీధిలో అమ్మాయిల్ని, అవతల వీధిలో అమ్మాయిల్ని, ఇవతల వీధిలో అమ్మాయిల్ని, మేడ మీద అమ్మాయిల్ని, మేడ క్రింద అమ్మాయిల్ని - అలా ఎంతో మందిని విసుగు విరామం లేకుండా ప్రేమిస్తూనేయుంటాడు. అవతల నుండి రెస్పాన్స్ లేకపోయినా సరే, నిరుత్సాహం చెందక తన కార్యక్రమాన్ని కొనసాగిస్తూయుంటాడు. అదే మా వాడిలోని ప్రత్యేకత.

మా వాడికి చాలా చోట్ల దేహశుద్ధి జరిగింది లెండి.... ప్రేమలేఖలని ముద్దు పెట్టుకొని, హృదయానికి హత్తుకొంటారని - ఆశతో ఎదురు చూస్తుంటే, నిర్దాక్షిణ్యంగా తన కళ్ళ ఎదుటే తునియలు తునియలుగా చింపి పారేస్తుంటే తన హృదయం గిల-గిల కొట్టుకునేది. అంతటి సుందరీమణులకు భగవంతుడెందు కంతటి పాషాణ హృదయాల నిచ్చాడని విల-విల లాడిపోయేవాడు.

తాను ప్రేమించి పెళ్ళి చేసుకొంటానే తప్ప, పెద్దలు చూచిన పిల్లని చేసుకోనని తల్లి అప్పల సూరమ్మకి, తండ్రి భజగోవిందానికి చెప్పేసాడు. తన బావమరిది ఏడుకొండల కూతురు ఆలివేలుని చేసుకోమని తండ్రి ఎన్ని విధాలు చెప్పినా వినటం లేదు. ఏడుకొండలు ఉల్లిపాయలు, బంగాళ దుంపలు వ్యాపారం చేసి బాగా సంపాదించాడు. కట్నం బాగా వస్తుందనే తండ్రి ఆశ నిరాశ అయింది. మన వాడిని ప్రేమించే అమ్మాయి ఎప్పుడు దొరుకుతుంది? సకల గుణాభిరాముడైన అంజనేయులుకి, ఏ తండ్రి సాహసించి పిల్లనిస్తాడు. ఇది ఒక పెద్ద సమస్య అయి కూర్చొంది తండ్రి భజగోవిందానికి.

కాల గర్భంలో రోజులు దొర్లిపోతున్నాయి. ఎదురింటిలో ఎవరొదిగారు? ఆ యింటిలో ఒక అంతమైన

USE ALWAYS JG BANIANS

Regd. No. 6233

Phone : 21852

JEYA GANESH, KNITTING CO

171, KUMARAN ROAD, TIRUPUR - 638601.

* కలర్ బనియన్లు, * డోరియా, * జెట్టీలు.

GIRI

IS:4964 80 ISI FINE

**ISI** మార్కు గల గిరివారి అత్యుత్తమమైన తయారింపులు.

* గిరి ఫస్ట్‌క్వాలిటి * గిరిటెక్స్ * గిరి కూల్ టెక్స్ బనియన్లు

మరియు * డ్రమ్స్ & * బ్రిఫ్స్. వీటిని ఎల్లప్పుడూ వాడి ఆనందము పొందండి.

: వివరములకు :

GIRI TEX Phone: 21795

81-B, RAMAIAH COLONY - TIRUPUR - 638 602.

ఆడపిల్ల తిరుగుతుంది. ఆంజనేయులు కిటికీ దగ్గర కీటు కొడుతున్నాడు. ఆ అమ్మాయి కూడా ఆంజనేయుల్ని చూసి రెస్పాన్సు యిస్తుంది. ఆంజనేయులు ఫ్రండ్సుని యింటికి రానివ్వటం లేదు. మందు పార్టీలు, పేకాట బంద్ చేసాడు. అంతా ఒక కంట కనిపెడుతున్నారు తలిదండ్రులు. ఆంజనేయులుకి కళ్యాణ గడియలు వస్తున్నాయని సంబర పడిపోయారు.

ఆ అమ్మాయి కూడా వీళ్ళ యింటికి తప్ప ఎవరింటికీ వెళ్ళేది కాదు. చుట్టుప్రక్కల వాళ్ళు పిల్లకి గర్వం అనే వాళు.

ఒక రోజున ఆంజనేయులు కిటికీ దగ్గర కాగితపు చుట్ట పడింది. తీసి చదవ నారంభించాడు.

"ప్రియమైన ప్రేమ్‌గారికి,

ప్రేమపూరితమైన మీ లేఖలు అందినవి. మనసారా వాటిని చదివి నా హృదయంలో పదిల పరచుకొన్నాను. ఎన్ని ఉత్తరములు వ్రాసినా, ఎందుకు జవాబు వ్రాయటం లేదని మీరు నన్ను ప్రశ్నిస్తూ - నేనంటే నీకసహ్యమా? అనాకారినా? అనాగరికుడనా? సంస్కార హీనుడనా? జూదరినా? త్రాగుబోతునా? వ్యభిచారినా? బేడీనా? గూండానా? అలా ఎన్నో సందేహాలను వెలిబుచ్చుతూ వ్రాసినవి కూడా చదివితిని....కాని నేను మీ వ్యక్తిగత జీవితాన్ని గురించి నేనెప్పుడూ ఆలోచించలేదే! అలా అనుమానపు దృష్టితో నేనుంటే, మీ లేఖలను నేనెందుకు స్వీకరిస్తాను? వాటి నెందుకు భద్రపరచుకొంటాను?

మాధవీ! నీ హృదయం ఎంత నిష్కల్మషమైనది.... నా నిజ స్వరూపాన్ని తెలుసుకోకుండా తెలుసుకోవాలని ప్రయత్నించకుండా నన్ను ప్రేమిస్తున్నావా? ఎంత అమాయకు రాలివి!

తిరిగి చదవడం మొదలు పెట్టాడు. ప్రేమ్‌గారూ.... మానవుడెప్పుడైతే తాను చేసిన తప్పులను తెలుసుకొని పశ్చాత్తాపం పొందుతాడో-అప్పుడే అతనిలోని మూర్ఖత్వం, చెడు ప్రవర్తన, రాక్షసత్వం నశిస్తాయి. మానవుడు పరిపూర్ణుడవుతాడు.

ఎంత చక్కగా వ్రాశావు మాధవీ! నీ సున్నితమైన మేధస్సులో ఎంతటి మెత్తని భావాలు!

ఉత్తరం పేటి త్రిప్పాడు.

(సశేషం)

పన్నీటికను, ఆహ్లాదానికి....

పంజు టెక్స్‌వారి

♦ మాస్టర్ ♦ ఫాంటెక్స్

ఫైన్ బనియన్లనే వాడండి.

ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు:—

దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. ౩౪, విశాఖపట్నం-౩.

Edited and Published by A.N. Raghavachar, No. 10, Murugesa Mudali St, Madras-600 079.